# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 21.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# 100శాతం

'తెలంగాణ పునర్నిర్మాణం కోసం ప్రజల మంచి కోరే వారంతా ఒక్కటి కావాలి.. జగిత్యాల జైత్ర యాత్రతో రాజకీయ పునరేకీకరణ యజ్ఞం ప్రారంభం కావాలి.. ఇందుకు అందరూ కలిసి రావాలి' అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను ఎత్తివేస్తామని ప్రకటించారు. జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వారు కాబట్టి తెలంగాణ భవిష్యత్ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరారన్నారు.ఆరు నూరైనా నూటికి నూరు శాతం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, జీవన్‌రెడ్డి మంచి పదవిలోకి వస్తారు, ఇక నుంచి జగిత్యాల యుద్ధం మీ వంతు, తెలంగాణ యుద్ధం నా వంతు అంటూ కేసీఆర్ ఉత్సాహ పరిచారు.

# అధికారం బీఆర్ఎస్‌దే

## జగిత్యాల గడ్డపై కేసీఆర్ గర్జన

### బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

20 నెలలు నా ఉసురు పోసుకున్నారు.. జీవన్ రెడ్డి భావోద్వేగం

తెలంగాణ పునర్నిర్మాణానికి కలిసి రావాలి

రాజకీయ పునరేకీకరణకు సిద్ధం కండి

మా ప్రభుత్వం రాగానే హైడ్రాను ఎత్తి వేస్తాం

కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బయటకు రాలేదు..

చిల్లర మాటలు తప్ప మంచి పథకాలు ఏమైనా పెట్టారా?

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే కేసీఆర్ చావాలని అంటున్నారు

వేయి జన్మలెత్తినా నేను చావను నా కొడుకా..

పిల్లి శాపాలకు ఉట్టి తెగి పడుతుందా?

జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



11లో..

## 23న క్యాబినెట్ సమావేశం

**'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' ప్రారంభంపై చర్చ**

**పరిషత్ ఎన్నికలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఆర్టీసీ సమ్మె,ఉద్యోగుల సమస్యలు, యాసంగి ధాన్యం సేకరణపైనా**

**హైదరాబాద్, ఏప్రిల్ 20 :** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 23న జరగనుంది. సచివాలయంలోని ఆరో అంతస్తులో గల క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. సమావేశానికి అవసరమైన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను ఆదేశించారు.

## ముంబై గెలుపు బాట

### గుజరాత్‌పై భారీ విజయం

తిలక్ వర్మ సూపర్ సెంచరీ



12లో..

# పాపాల భైరవుడు కేసీఆర్

## ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తా

- అలా చేయకపోతే నా పేరు మార్చుకుంటా
- బతికుండగా మీరు అధికారంలోకి రారు
- వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఆ దరిద్రుడు పేదలకు ఇల్లు ఇవ్వలేదు కానీ ఆయన, కొడుకు, బిడ్డ ఫాంహౌజ్‌లు కట్టుకున్నారు
- ఆయన చేసిన పాపాలకు ఉరి తీసినా తప్పు కాదు
- నిజాం సర్కార్లో అయితే చెట్టుకు కట్టేసి కొట్టేవాళ్లు
- వైఎస్-డీఎస్‌లా మహేశ్, నేను.. మళ్లీ అధికారంలోకి
- భూపాలపల్లి జిల్లా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- రైతు భరోసా రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం



12లో..

"పాపాల భైరవుడు కేసీఆర్. ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. కానీ, ఆయనో ఫాంహౌజ్.. కొడుకో ఫాంహౌజ్.. అల్లుడో ఫాంహౌజ్.. బిడ్డో ఫాంహౌజ్ మాత్రం కుట్టుకున్నారు. వాస్తు మంచిగ లేదని ప్రగతి భవన్, సచివాలయం కట్టాడు. వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం కేసీఆర్! ప్రజా పాలనా.. పాపాల భైరవుడా!? రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఇప్పుడున్న ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయకపోతే నా పేరు మార్చుకుంటా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ చేసిన పాపాలకు ఇదే ఆటవిక రాజ్యమైతే.. అడవిలో ఆయనను చెట్టుకు ఉరేసినా తప్పు లేకుండా పోయేదని మండిపడ్డారు. నిజాం సర్కార్లో అయితే కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొట్టేవారన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తురుపల్లిలో సోమవారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

# తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోండి

**తల సేమియా సైకిల్ సెల్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం లో నిర్వహించిన సమావేశంలో.. తల సేమియా సైకిల్ సెల్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ మాట్లా డుతూ..తెలంగాణ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో అమలౌతున్న ఆరోగ్యశ్రీ పథకం కింద మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో.. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ పథకం కింద గత కొన్ని సంవత్సరా లుగా వైద్యం అందిస్తున్నారు.కానీ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి గత మూడు సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ పథకానికి నిధుల విడుదల నిలిపివే శారు. దీంతో జిల్లా అదేవిధంగా రాష్ట్రం లోని తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ హాస్పటల్లో సరైన చికిత్స లభించక ,బాధితులు నిత్యం నరక యాతన అనుభవిస్తున్నారు. ఆర్థిక సమస్య వలన ప్రస్తుతం తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ వైద్యం అందని ద్రాక్షగా మారి ప్రస్తుతం రెడ్ క్రాస్ సొసైటీ తమ సేవలు అందించే పరిస్థితిలో లేదు. ప్రభుత్వ హాస్పిటల్లో ఇప్పటికే.. వైద్యం పొందుతున్న పేషెంట్లకు ,రక్తం అవ సరం ఉన్న వారికి కొంతలో కొంత మానవతా హృదయంతో బాధితులను కాపాడాలనే బాధ్యతతో.. బ్లడ్ బ్యాంక్ తన శక్తి మేర కృషి చేస్తూ.. ఉచితంగా సేవలు అందిస్తున్నారు. వింత రోగంతో నిత్యం చావుతో పోరాటం చేస్తూ ..నరకయాతన అనుభవిస్తున్న బాధితుల శారీరక వ్యధను ఆలకించి, ఉత్తమ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అదేవిధంగా ఆరోగ్యశ్రీ రాష్ట్ర



సీఈవో జోక్యం చేసుకొని తల సేమి యా వ్యాధిగ్రస్తుల పథకానికి వెంటనే నిధుల మంజూరుకు కృషి చేయాలని , బాధాత్రాప్త హృదయంతో., ఆదు కుంటారనే ఆశతో వేడుకుంటున్నారు. నిధులు విడుదల కాని పక్షంలో తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తు లను వారి తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామికి సినీనటి పూనమ్ కౌర్ ప్రత్యేక పూజలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ని సినీనటి పూనమ్ కౌర్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమం భక్తుల మధ్య భక్తి వాతావరణంలో జరిగింది.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలి**

**ఎమ్మార్వోకి వినతిపత్రంసమర్పించిన చర్ల మండలం క్రిస్టియన్ ఫెలోషిప్**

**చర్ల:వాస్తవం**



దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల (యస్ సి) హోదాను రద్దు చేయకూ డదని, మతం మారినా కుల వివక్ష పోదని, కాబట్టి రిజర్వేషన్లు కొనసా గించాలని మండలం క్రైస్తవ ఫెలోషిప్ నాయకులు, శనివారం తహసిల్దార్ శ్రీనివాస్‌కు మెమోరాండం సమర్పించి తమ ఆవేదన తెలియజేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు (మ తం మారితే యస్సీ హోదా రద్దు) నేపథ్యంలో, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని నిరసన కార్యక్ర మాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మారవని, కాబట్టి దళిత క్రైస్తవులకు యస్సి హో దా తొలగించొద్దని,బౌద్ధ, సిక్కు మతా ల్లోకి మారిన దళితులకు ఎస్సీ హోదా వర్తిస్తున్నప్పుడు, క్రైస్తవ, ఇస్లాం మతాల్లోకి మారిన వారికి వర్తించ కపోవడం వివక్ష అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15లకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. మతం ఆధారంగా ఎస్సీ హోదాను నిరాకరించే 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను (1950 కన్సి ట్యూషనల్ (షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఆర్డర్ ) సవరించి, దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదాను పునరుద్ధరించాలని, దళిత క్రైస్తవులపై అమల్లో ఉన్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని, లేదా వాటి పరిధి నుండి దళితులను మినహాయించాలని, దళిత లు తమ ఇష్టానుసారంగా మతాన్ని ఎంచుకునే హక్కు కలిగి ఉండాలని, ఇతర వర్గాలైన ఓసి, బీసీ, ఎస్టీలకు లేని మత పరిమితులు కేవలం ఎస్సీలకే ఎందుకు విధిస్తున్నారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. బౌద్ధ, సిక్కు మతాల్లోకి మారిన దళితులకు ఎస్సీ హోదా కొనసాగుతుండగా, క్రైస్త వ్యాన్ని స్వీకరించిన దళితులకు దానిని నిరాకరించడం వివక్షకు నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏం ప్రభుదాసు, సెక్రటరీ జి జాన్ పాల్, ట్రెజరర్ కే సంస్థాన్, సీనియర్ దైవజనులు యేసు జీవన్, జె కిరణ్, సిహెచ్ చింత సామ్యూల్ రాజు, ప్రేమానందం, ప్రభుదాసు, ఆనంద్ రాజు, సంతోష్, బి సురేష్, శ్రీనివాస్, కే ఆనంద్, బర్నబాసు, బండి విజయానంద్, పి ఆశీర్వాదం, జి.పౌల్ రాజు, సిస్టర్ స్వాతి ప్రవీణ్,. టీ మార్క్, చర్ల మండల సేవకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**జైపూర్ మండల సర్పంచులకు**

## ఆశ వర్కర్ల వినతులు



**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం లోని కుందరం పి హెచ్ సి పరిధిలోని శివ్వరం పౌనూర్ వేలాల కుందరం సెట్ పెల్లి టేకుమట్ల ఇందారం బెజ్జల గ్రామాలలో పని చేసే ఆశ వర్కర్లు తమ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని గ్రామ సర్పం చులకు వినతి పత్రాలు సమర్పించారు చాలీచాలని వేతనా లతో పనిచేస్తున్నామని కాంగ్రెస్ గవర్నమెంట్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తమకు 18 వేల ఫిక్సడ్ వేతనం ఉద్యోగ భద్రత కల్పించి తమకు న్యాయం చేసి సమస్యలు పరిష్కరిం చాలని మీ ద్వారానైనా మా సమస్యలను స్థానిక మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి, సీఎం రేవంత్ రెడ్డికి ఆరోగ్య శాఖ మంత్రి రాజ నరసింహకి మా వినతులు చేరవేసి మీరైనా మాకు న్యాయం చేయాలని సర్పంచులకు వినతి పత్రాలు సమర్పించారు.

## సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**వాస్తవం : జైపూర్**



సింగరేణి యాజమాన్యం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి సింగరేణి ఉన్నతాధికారుల సూచన మేరకు ప్లాం ట్ ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. డా.పవన్ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో మ హిళలు, వృద్ధులు, రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నార ని, వారికి తగు విధంగా మందులు పంపిణి చేశామన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీక రించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడా నికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 22 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీ స్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధి తుల సమస్యలను చట్టపరంగా త్వరితగ తిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మహే ష్ బి గితే ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లా డుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి



వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకా రం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

# టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

## టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్

**వాస్తవం : వేములవాడ**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ పిలుపుని చ్చారు. వేముల వాడ మండలం తిప్పాపూర్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమానాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య రాష్ట్ర నాయకులు కొలుగూరి కిషన్ రావుతో కలిసి సోమవారం విద్యా సదస్సు గోడపత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.... ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్యా అందరికి సమానంగా అంద కుండా విధానాలు రూపొందిస్తు న్నారన్నారు. విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని ,వంద లాది ప్రభుత్వ పాఠశాల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సంద ర్భంలో ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం, విద్యా ప్రభుత్వ ఆధీ నంలోనే నిర్వహిం చాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధా నాన్ని ప్రవేశపె ట్టాలని కోరుతూ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకిని కిషన్, టిపిటిఎఫ్ బాధ్యులు జిల్లా ఉపా ధ్యక్షులు నూగురి దేవేందర్, కెవి రజినీ రాణి, జిల్లా కార్య దర్శులు పార్వతికి తిరుపతి, మండల బాధ్యులు బొజ్జ కృష్ణ, శ్రీని వాస్, సంజీవ్ , శ్రీధర్ , మహేష్ , భూస రాజేందర్, సంతోష్ చకినాల భాస్కర్, సునీత, జ్యోతి, నీరజ, సోదర సంఘ బాధ్యులు రామ్ గోపాల్, ఉపాధ్యాయు లు రమేష్, రాజేశం, అశోక్ , మధుసూదన్ రావు, రవి , వెంకటేశం, జీవన్, శరత్, శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

# సాహితీవేత్త తూము నర్సయ్యను అభినందించిన కలెక్టర్



**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్యను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా(యాంకర్ )వ్యవహరిస్తూ,తన వాక్చాతుర్యంతో అతిథులను,ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను, మానవ విలువలను,ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమాను రాగాలను ప్రతిబింబిస్తున్నాయని, క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని,వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

## సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్

**వాస్తవం : మనోహరాబాద్:**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సంద ర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించగా,వారికి సర్పంచ్,ఉప సర్పంచ్‌లు సర్టిఫికెట్లను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష,వార్డు సభ్యులు, ఐటీసీ సిబ్బంది,నాయకులు నేతికుంట సత్యనారాయణ,అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా

# శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి



**వాస్తవం: సిరిసిల్ల**

సమాజంలో కులవ్యవస్థను, వర్ణభేదాలను, లింగ వివక్షను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా శ్రీ బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఎం సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాకరకాయల మంజుల, గౌరవ అధ్యక్షులు ఆకుల రాములు, అధ్యక్షులు చిట్టి శోంకుమార్, ఉపాధ్యక్షులు కడెం శివప్రసాద్, జనరల్ సెక్రటరి పత్తి స్వామి, ప్రధాన కార్యదర్శి సొల్లేటి చంద్రమౌళి, వీరశివ బందువులు, బీసీ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది. పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిది**



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కే.రాజమ్మ 69/ఈ సర్వే నెంబర్లు గల 26 గంటల భూమి ఉందని,తన భూమిని తప్పుడు కాగితాలతో అమ్మినట్లు కాగితాలు చూపించి పట్టా చేయించుకోవాలని చూస్తున్నారని తన సంతకాలు ఫోర్జరీ చేశారని,తన పట్టా ఎవరి పేరు మీద చేయవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఏ.భూమయ్య తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని ,ఇంటి నిర్మాణానికి 10 నుంచి 12 లక్షలు ఖర్చు అవుతుందని,అదనంగా డబ్బులు పెట్టే కట్టుకుని స్తోమత తనకు లేదని,ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మాణం కోసం వెసులుబాటు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎస్.మదన్ మోహన్ తనకు ఆరు సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో ఒక కాలు పోయిందని,తనకు ఇంతవరకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదని,తనకు దివ్యంగుల పెన్షన్, అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## నిరుపేదల స్వంత ఇంటి కల నెరవేర్చడమే

# ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వాస్తవం : చందుర్తి**

నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఆడతల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ప్రతి పేదవానికి స్వంత ఇంటికల నెరవేర్చాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గృహప్రవేశ సమయంలో లబ్ధిదారుల ఇంటికి వచ్చి ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.. ఒకే దశలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.. మొన్నటి రోజు ఎకరం వరకు రైతు భరోసా పంపిణీ చేసినమని ,నేడు కాటారంలో జరిగే సభ ద్వారా మరో సారి రైతు భరోసాన్నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# కస్తూర్బా కళాశాలను సందర్శించిన ఎంపీడీవో



**వాస్తవం:రామగిరి**

సోమవారం రామగిరి మండలంలోని కేజీబీవీ పన్నూరును 99 రోజుల “వెల్ఫేర్ వీక్ “లో భాగముగా సందర్శించడం జరిగింది. పన్నూరు గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూఎస్ లచే జరుగుతున్న బుష్ క్లియరెన్స్,పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కేజీబీవీ లో శానిటేషన్,డ్రింకింగ్ వాటర్ కు సంభందించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వంటగదిని,స్టోర్ రూమ్,డైనింగ్ హాల్, వాష్ రూమ్స్ పరిశుభ్రముగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో ఎక్స్పయిరీ అయిన వస్తువులు వాడకుండా చూడాలని సిబ్బందికి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజారాణి తో పాటు పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,ఏఈపిఆర్ వర లక్ష్మి,కేజీబీవీ ప్రిన్సిపాల్,పంచాయతీ కార్యదర్శి ప్రేమ లత,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వచర్లలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

### పేదల గుండెల్లో నిలిచిన సేవామూర్తి మంత్రి శ్రీధర్ బాబు మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి



**వాస్తవం : రామగిరి**

కల్వచర్ల గ్రామంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో జరుగడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఈ పథకం ద్వారా నిజమైన ఆశ వెలిగిందన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,“మాకు ఇల్లు అనేది ఒక కల మాత్రమే. కానీ మంత్రి సహకారంతో ఆ కల నిజమైంది. మా కుటుంబానికి ఇది ఒక కొత్త జీవితానికి ప్రారంభం” అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 15వ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

### మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు



**వాస్తవం : అందోల్**

15వ వార్డులో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తామని అందోల్ జోగిపేట మున్సిపల్ 15వ వార్డ్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ఆకుల చిట్టిబాబు అన్నారు. 15వ వార్డులో ఆయన మాట్లాడుతూ, వార్డులో పేరుకుపోయిన సమస్యలు ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా కాలనీలో పెద్ద మురికి కాలువ వల్ల వాడు ప్రజలకు ఇబ్బందిగా ఉన్నందున దాన్ని నిర్మించడానికి పూనుకున్నామన్నారు. దానికోసం పని వాళ్లతోసోమవారం పాత మురికి కాలువను పగులగొట్టి దాని స్థానంలో కొత్త మురికి కాలువ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా నా వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది పడకుండా చూడడమే నా బాధ్యత అని చిట్టిబాబు అన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో వరికోత మిషన్ దగ్ధం



**చర్ల : వాస్తవం**

చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రాంపండు కోత మిషన్ బోధనెల్లిలో ఉదయం ఎనిమిది గంటల సమయంలో వరి కోత కోస్తున్న సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. బోధనెల్లి శివారులో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. వరి కోతలు కోస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో వరి కోత మిషన్ మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సత్యనారాయణపురానికి చెందిన రాంపండు అనే వ్యక్తికి చెందిన ఈ మిషన్ పొలంలో పనిచేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో యంత్రం పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంతో రాంపండు అనే వ్యక్తికి భారీగా నష్టం వాటిల్లింది. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కిందకు దూకడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.



## వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే

# అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి

**జర్నలిజంతో సంబంధం లేని వారిని అనర్హులుగా గుర్తించాలి**

**జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వొడ్నాల తిరుపతి**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్ రిజిస్టర్ నెంబర్ 914/2015) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల విషయంలో కలెక్టర్,డిపిఆర్ఓ,కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా ఫీల్డ్ మీద పనిచేసే వాళ్ళని మాత్రమే గుర్తించి కార్డులు జారీ చేస్తే మంచిదని అభిప్రాయపడ్డారు.సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని పేర్కొన్నారని,జర్నలిస్టులెవరికీ అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు.జిల్లా అక్రిడేషన్ కమిటీలో జెఎస్ఎస్ చేర్చాలని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రిడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు.నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు.జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని,అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలనేదే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జె ఎస్ ఎస్ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి గానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని,ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విద్యా సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని,ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## క్యాంపస్ ప్లేస్మెంట్స్ సాధించిన మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు



**వాస్తవం:రామగిరి**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న మరో ఆరుగురు విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చాయి. ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆయా కంపెనీల నియామక పత్రాలను సోమవారం అందజేసి అభినందించారు.జిబిబి ప్రైవేట్ లిమిటెడ్ లో సిఎస్ఎం విద్యార్థి కావలి దీక్షిత 12 లక్షల ప్యాకేజీ,మెకానికల్ పైడాకుల అలేఖ్యకు జిందాల్ లో 10.3 లక్షలు,మైనింగ్ విద్యార్థులు యాదండ్ల శశాంక్ యాదవ్,మోహన్ గుగులోత్,మెకానికల్ లోకేశ్ బోడకు 4 లక్షల ప్యాకేజీ,మెకానికల్ గండే దేవేందర్‌కు 2.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించుకున్నారు.ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు 157 మందికి క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చినట్టు ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్రెడ్డి, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జి కావ్య, పరిపాలనాధికారి సుమన్,పిడి పింగిలి కృష్ణారెడ్డిలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరింటెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్ డిఓ సిరిసిల్లకు 2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీఓ, నీటి పారుదల శాఖకు 3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్ డి సీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు 5 చొప్పున, ఆర్ డిఓ వేములవాడకు 6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి 11, గృహ నిర్మాణ శాఖకు 31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు - 35 వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# బర్రెల కాపరి మృతి

**వాస్తవం : లక్ష్మణ చందా**



లక్ష్మణ్ చందా గ్రామానికి చెందిన కుంచ పుల్ల నర్సింలు వయసు 68 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి బర్రెల కా పరి అనునతను ఆదివారము రోజున మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో బర్రెల్ని మేపడానికి ఊరు చివరన ఉన్న చెరువునకు వెళ్లి బర్రెల్ని మేపుతుండగా కొన్ని బర్రెలు నీటి లోనికి వెళ్లడం వలన నరసింహులు బర్రెలను ఒడ్డుకు చేర్చడానికి నీటిలో దిగగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినాడు .మృతుని యొక్క కుమారుడు కుంచపుల్ల సాయిలు ఫిర్యాదు మేరకు లక్ష్మణ్ చందా ఎస్ఐ శ్రావణి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

**వాస్తవం : మోత్కూర్**



సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా గ్రామంలో సర్వే నిర్వ హించి గ్రామ శాఖ గుర్తించిన రాగిబావి గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వాతికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంక టనర్సు పాల్గొని మాట్లాడుతూ ...... నూతన గ్రామ పంచా యితీగా రాగిబావి ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు గడచి న ఇప్పటి సొంత భవనం లేదని వెంటనే నిర్మించాలని కోరారు. గ్రామంలో అనేక చోట్ల విద్యుత్ తీగలు ప్రమాద కరంగా వేలాడుతున్నాయని వెంటనే వాటిని సరిచేయ్యాలని, దాన్యం కొనుగోలు కేంద్రం గ్రామంలో లేకపోవడంతో దా న్యం అమ్ముకోవడానికి రైతులు ఎటూ రెండు మూడు కిలో మీటర్ల దూరం వెళ్ళవలసి రావడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, సీనియర్ నాయ కులు ఎన్నం వెంకట్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం జయమ్మ పాల్గొన్నారు.

## మోత్కూరులో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**వాస్తవం : మోత్కూరు**



సామాజిక విప్లవకారుడు, "కాయకమే కైలాసం" అని చాటిన భక్తి భాండారి, విశ్వగురు మహాత్మ బసవేశ్వర 893వ జయంతి వేడుకలను మోత్కూరు మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు బాహుబలి విజయ్ కుమార్ మరియు మండల అధ్యక్షుడు పట్టూరి అంజయ్య మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే అంటరానితనం, స్త్రీ-పురుష వివక్ష లేని సమాజం కోసం బసవన్న పోరాడారని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా మానవత్వమే గొప్పదని చాటిన ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని వారు పేర్కొన్నారు. బసవన్న చూపిన బాటలో నడుస్తూ సంఘ ఐక్యతకు, సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో సంఘం నాయకులు మరియు సభ్యులు సూగురి సురేష్, జలంధర్, పటూరి శివ, అరాణి శశిధర్, పట్టురి కోటి, ఆకుల సోమయ్య, జుంజురు బిక్షపతి, గుండా శివ, అల్లం ఈశ్వరయ్య, మడిగే భూమయ్య, శేఖర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## హుస్నాబాద్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ

# ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ లోని బుడిగే జంగం కాలనీకి చెందిన తూర్పాటి వైష్ణవి ఇంటర్మీడియట్ హెచ్ఈసి లో జిల్లా సెకండ్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో హుస్నాబాద్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని వైష్ణవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చిట్టి దేవేందర్ రెడ్డి మరియు ముఖ్య అతిథులుగా 17 వ వార్డ్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మరియు వాల సుధాకర్ రావు ,హెడ్ కానిస్టేబుల్ చెన్నూరు రామస్వామి, సమ్మయ్య , దేవరాజు పాల్గొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... చదువులలో వెనుకబడిన బుడిగ జంగాలలో జిల్లా స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని, వారు కూడా చదువులో ఇంకా బాగా రాణించాలని ఒక్క చదువుతో మాత్రమే ఏదైనా సాధించవచ్చునని వైష్ణవికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో హేమలత,లక్ష్మయ్య, జగదీశ్వర్,చంద్రమౌళి,కనకయ్య,వేముల తిరుపతి రెడ్డి ,రాజానందం,మాదాసు సత్యనారాయణ,వెంకట్ రెడ్డి, సుదర్శన్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొని వైష్ణవికి ఆశీస్సులు అందిస్తు,వారి యొక్క దివ్యమైన సందేశాలతో పాటలతో కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



: వాస్తవం

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, రాములు కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన ప్రజలు భూ వివాదాలు, భూ రికార్డుల నవీకరణ, వారసత్వ భూముల సమస్యలు, వృద్ధాప్య మరియు దివ్యాంగ పెన్షన్లు, కుటుంబ పోషణ తదితర అంశాలపై దరఖాస్తులు సమర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు,వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి

వాస్తవం : హుస్నాబాద్

వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టి తర్వాతనే ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న, వరి ధాన్యం ఒకే సారి కొనుగోలు చేయడం వలన కొత్తగా ధాన్యం తీసుకువచ్చే రైతులకు స్థల కొరత ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం అమ్ముకోవాలనుకుంటే రైతుల యొక్క వ్యవసాయ క్షేత్రాల వద్దనే తేమ శాతం వచ్చే వరకు అరబెట్టుకోవాలని అనంతరం హుస్నాబాద్ మార్కెట్ సెంటర్‌కి తీసుకురావాలని తెలిపారు.హుస్నాబాద్ మార్కెట్ సెంటర్ లో కాకుండా పక్కన గల పోతారం ఎస్, అరెపల్లి ఐకేపి సెంటర్ లో కూడా వరి ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు.ఈ ఎఫ్ఎసి సెంటర్ లో స్థల కొరత ఏర్పడిందనే సమాచారాన్ని గ్రహించి వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్దనే అరబెట్టుకొని లేదా ఇతర సెంటర్లలో అమ్ముకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, డిసిఎస్ ఓ. తనూజ, డిఎం సిఎస్ గోపి కృష్ణ, తదితరులు ఉన్నారు.






# ముందస్తు అరెస్టులపై మండిపడ్డ ప్రజాసంఘాలు

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులను ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కాటారం సబ్‌డివిజన్‌లో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమైన నాయకులు, కార్యకర్తలను ముందుగానే అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా తెలియజేయడం రాజ్యాంగబద్ధ హక్కు అని, ఆ హక్కును హరించేలా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. సీఎం పర్యటన పేరుతో నాయకులను ఇండ్ల వద్దనే నిర్బంధించడం, స్టేషన్లకు తరలించడం, బెదిరింపులకు పాల్పడడం అన్యాయమని మండిపడ్డారు.జిల్లాలో నిరు ద్యోగం, భూ సమస్యలు, రేషన్, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలపై ప్రశ్నించే వారిని అణ చివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల గళాన్ని వినాలని, పోలీసు నిర్బం ధాలతో అణచివేయకూడదని సూచించారు.అదుపు లోకి తీసుకున్న ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంపై ముఖ్య మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, కులవ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, దళిత బంధు సాధన కమిటీ నాయకులు బొబ్బిలి వెంకటి, సంతకం లక్ష్మయ్య, జాడి రాజబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పున్నం, బీజేవైఎం మండల ప్రధా న కార్యదర్శి గూగుల్ వంశీ నాయక్, దుర్గం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల కార్యాచరణ పై అవగాహన సమావేశం

**డిపిఓ స్వాతి**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా యు సి డి కార్యకలాపాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించామని యు సి డి సెక్షన్ డిపిఓ స్వాతి తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్-19 కిస్మత్పూర్ లోని అంగన్వాడి కేంద్రంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ..ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ల నుండి మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల సిబ్బంది హాజరయ్యారన్నారు. తమ తమ విభాగాల్లో అమలవుతున్న పథకాలపై సంక్షిప్తంగా వివరణను ఇచ్చారన్నారు.అర్హులైన అందరికీ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 99 రోజుల కార్యాచరణను రూపొందించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరా మహిళా శక్తి, ఫ్రీ బస్, గృహలక్ష్మి, గృహ జ్యోతి ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రయోజనాలను పొందాలని డిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుసిడి సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, స్థానిక మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

పలు గ్రామాల్లో.మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ సోమవారం రోజున.ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట,రాజన్నపేట,బండలింగంపల్లి పదిర,సింగారం, హరిదాస్ నగర్,రాగట్లపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ గ, ఆర్డిఓ గీత , ఏపిఎం సరస్వతి. స్థానిక సర్పంచులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్. మాట్లాడుతూ రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలలో అమ్మాలి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుంది దళారులకు అమ్మి రైతులు నష్ట పోవద్దు తేమ శాతం లేకుండా మియాచర్ వచ్చే విధంగా చూసుకోగలరు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డైరెక్టర్లు,గ్రామ సర్పంచులు,వార్డ్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

**రిమాండ్‌కు తరలింపు**

**చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్**

**వాస్తవం : చందుర్తి**

పుస్తెలతాడు,ఫోన్ చోరీ చేసిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రకటించారు.ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన భైరగోని అనిత అనే మహిళకు చెందిన 2.5 తులాల పుస్తెలా తాడు, సెల్ ఫోన్ ను గత సంవత్సరం సెప్టెంబర్ 24తేదీన తెల్లవారుజామున ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, అదే మరిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి మహేందర్ అనే వ్యక్తి సనుగుల కు చెందిన తన బంధువు జలపతి సహాయం తో దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. విచారణలో అతడు ముత్తూడ్ ఫైనాన్స్‌లో పెట్టి 2 లక్షల 40 వేల రూపాయల లోన్ తీసుకున్నట్లు తెలిపారు. కేసు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రవి ని ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం




# మెనూ ఉల్లంఘన... సిబ్బందిపై ఆగ్రహం

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : జిల్లా కలెక్టర్**

**వాస్తవం : హుస్నాబాద్**

తినుబండారాల పట్టిక(మెనూ)లో ఉన్న విధంగా వంట సిబ్బంది పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చిపులుసు చేసి రసం అని చెప్పడంపై మండిపడ్డారు. మెనూలో పచ్చిపులుసు ఎక్కడుందని సిబ్బందిని ప్రశ్నించారు? దీంతో సిబ్బంది తాము చేసిన తప్పుకు తలదించుకొని సమాధానం చెప్పలేకపోయారు. మండలంలోని జిల్లెల్ల గడ్డలో గల గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆకర్షణకంగా సందర్శించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో వంట గదులు, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, తరగతి గదులు మరియు వరండాలు, మైదానం చుట్టుపక్కల శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఈ వారం థీమ్ వెల్ఫేర్ వీక్ కార్యాచరణలో జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత, పరిశుభ్రత ప్రమాణాలను ప్రణాళిక ప్రకారం అమలు పరచడం కోసం జిల్లా అధికార యంత్రాంగం నోడల్ అధికారులను నియమించి అన్ని గురుకుల మరియు సంక్షేమ విద్యాసంస్థలను సందర్శింప చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంక్షేమ విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ గూర్చి అవగాహన కల్పిస్తూ, పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.శానిటేషన్ డ్రైవ్‌లో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో కూడిన అలవాట్లను అలవర్చుకోవాలని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గురుకుల ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. వరండా మరుగుదొడ్లు వంటశాలలను వెంటనే శుభ్రంగా కడగాలని ఆదేశించారు. వంట గదికి వెళ్లి ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అన్నం, పాలకూర పప్పు, బెండకాయ కర్రీ, రసం లను పరిశీలించగా పాలకూర పప్పు ఇంత పలచగా ఉండకూడదని పచ్చి పులుసు చేసి రసం అని చెప్పడం ఏంటని వంట సిబ్బందిపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ లో పచ్చిపులుసు ఎక్కడుందని ఎందుకు వండారని మండిపడ్డారు. పచ్చిపులుసు పిల్లలకు పెట్టకూడదని తీసెయ్యాలని హెచ్చరించారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ప్రిన్సిపల్ రాజు తదితరులు ఉన్నారు.





## కాళేశ్వరం దేవాలయం అభివృద్ధి పనులు

# నూతన బస్టాండ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన

వాస్తవం : భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునర్ అభివృద్ధి నిర్మాణ పనులకు, అలాగే రూ.3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాళేశ్వరం బస్టాండ్ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్,గడ్డం వివేక్,పార్లమెంట్ సభ్యులు వేం రెడ్డి నరేందర్ రెడ్డి,వంశీకృష్ణ పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే సామేలుపై అసత్య ఆరోపణలు తగదు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జోజి

వాస్తవం : అడ్డగూడూరు

అవినీతి లేని మంచి పరిపాలన అందిస్తున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుపై అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యే మందుల సామేలు పై బురద జల్లడమే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు ఈ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.గత ఎమ్మెల్యే అవినీతి విశ్వరూపం అందరూ చూశారని ప్రస్తుతం ఎమ్మెల్యే మందుల సామేలు సుపరిపాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అనుమతులతో మండల పరిధిలోని ధర్మారం చెరువు నుండి మట్టిని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ఇటుకల అవసరానికి ఇటుక బట్టీలకు పంపిస్తున్నారని, ఇందులో ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని, ధర్మారం గ్రామపంచాయతీ,రైతుల అనుమతితోనే చెరువు మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకుల లాగా మిషన్ కాకతీయ పేరుతో చెరువులకు మరమ్మతులు చేయకుండా కోట్లు రూపాయలు కొల్లగొట్టలేదా అని అన్నారు. ప్రజా పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి కుటుంబానికి




సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు భరోసా వంటి పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఎమ్మెల్యే పై అనవసర ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. నిజాయితీగా పనిచేసే ఎమ్మెల్యేకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సర్పంచులు రాచకొండ రమేష్, ముక్కాముల శ్రీకాంత్, చేడే అంబేద్కర్, చిత్తలూరి సోమనారాయణ, బాలశౌరి, మార్కెట్ డైరెక్టర్ సోమన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, కన్నె బోయిన గంగరాజు, బోడ యాదగిరి, చిప్పలపల్లి బాలు, కడారి నాగరాజు, పూర్ణచందర్, కత్తుల రమేష్, సోమయ్య, మందుల సోమన్న, పిల్లి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీ ఉపేక్షించ

స్టేషన్ హౌస్ ఆఫీసర్ వేముల లక్ష్మణ్



వాస్తవం : వీర్నపల్లి

ఈరోజు వీర్నపల్లి మండలం బంజేరు గ్రామం కోక్యా తండాలో అక్రమంగా గుడుంబా అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు, వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ వి. లక్ష్మణ్ మరియు సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా నలుగురు వ్యక్తులు తమ ఇళ్ల వద్ద అక్రమంగా గుడుంబా అమ్ముతున్నట్లు గుర్తించి,వారిని పట్టుకొని గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను సుమారు 200 లీటర్ల వరకు ధ్వంసం చేశారు.ఈ ఘటనకు సంబంధించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై సమాచారం అందించాలని, చట్టాన్ని గౌరవించాలని వీర్నపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## 99 రోజుల కార్యాచరణతో

# క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం

డీసీ మల్లయ్య



వాస్తవం : రాజేంద్రనగర్

క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ) ను ప్రభుత్వం రూపొందించిందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య తెలిపారు.సోమవారం రాజేంద్రనగర్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో డిసి ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఎమ్మార్వో బొమ్మ రాములు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఐసిడిఎస్, హెల్త్, బ్యాంకింగ్ విభాగాలు, బీసీ, ఎస్సీ, ట్రైబల్, మైనారిటీ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సంక్షిప్తంగా అవగాహన కల్పించేందుకు చెప్పటాల్సిన కార్యాచరణ పై సిబ్బందికి,మహిళా సంఘం సభ్యులకు డిసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కవిత,డిప్యూటీ ఎంహెచ్వో డాక్టర్ పూనమ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాములు,యుసి డి డిపిఒ కరుణాకర్,సి ఓ లు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వం ధ్యేయం

వాస్తవం : వేములవాడ

వేములవాడలో (ఇందిరమ్మ) డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనుల పరిశీలన, నాణ్యతలో రాజీ పడవద్దని,యుద్ధ ప్రాతిపదికన పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు.వేములవాడ పట్టణంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం పనులను వేగవంతం చేస్తోంది. ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మిస్తున్న (ఇందిరమ్మ) డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి సోమవారం పరిశీలించారు.నిర్మాణ దశలో ఉన్న బ్లాకులను సందర్శించిన ఆయన, అక్కడ విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. ?స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరంతర పర్యవేక్షణలో పనులు శరవేగంగా సాగుతున్నాయని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు.సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేసి,లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.ముఖ్యంగా నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులను, సిమెంట్, ఇసుక మిశ్రమం నుంచి ఫినిషింగ్ పనుల వరకు ప్రతి దశలోనూ నిబంధనలు పాటించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పనుల పురోగతిని వివరించగా,వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ..ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు కౌన్సిల్ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ మెనేజర్, కౌన్సిలర్లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియులో చేరికలు

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ కార్మిక సంఘాల నుండి భారత కార్మిక సంఘాల సమాఖ్య లో చేరడం జరిగింది. ఎండి జానీ బేగం అధ్యక్షతన ఈ చేరిక సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే మదార్, ఉపాధ్యక్షులు కన్నంతరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ రెడ్డి తిరుమలగిరి ప్రాంతం నుండి వివిధ కార్మిక సంఘాల నుండి 35మంది ఐఎఫ్ టి యు లో చేరడం అనేది ఈప్రాంత కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేయడానికి దోహదపడు తుందన్నారు. దేశవ్యాప్తంగా ఐఎఫ్ టి యు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం నిజాయితీగా నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి జీవిత భద్రత లేకుండా పోయిందని, వారికి ఎలాంటి హక్కులు సైతం లేకుండా జీవితాలను వెల్లదీస్తున్నారు. కార్మికులకు జీవిత భద్రతతో కూడిన హక్కులు, సదుపాయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అనేక సంవత్సరాలుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యదోరణితో వ్యవహరిస్తున్నాయన్నారు. అనేక మంది కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను, హక్కులను ప్రభుత్వాలు కాలరస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని, ఈ కార్మిక చట్టాల సవరణ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. కార్మికుల శ్రమను పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టే విధంగా కార్మిక చట్టాల సవరణ చేసిందని, కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం సంఘటితంగా కార్మికులు పోరాడాలని,




అలాంటప్పుడు మాత్రమే మన హక్కులను సాధించుకోగలుగుతామన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం కార్మికుల పక్షాన దృఢంగా నిలబడి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, రావుల మల్లేశ్, వెంకటయ్య, నర్సమ్మ, మంగమ్మ, లక్ష్మీ, పద్మ, కుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టం ఉల్లంఘన

**మండలంలో**
**విచ్చలవిడిగా బోరు బావుల తవ్వకాలు**
**వాస్తవం : చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలో అనుమతి లేకుండా వ్యవసాయ బావులు,బోర్ బావుల తవ్వకాలు విచ్చలవిడిగా తవ్వేస్తున్నారు.అందుకు నిదర్శనం నవాబుపేట గ్రామానికి చెందిన కూతురు రవీందర్ రెడ్డి అనే రైతు గత వారం రోజుల నుండి తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ బావి తవ్వకాలు మొదలు పెట్టాడు. రవీందర్ రెడ్డి గత నెల రోజుల క్రితమే తన వ్యవసాయ భూమి పక్కన ఉన్న సర్వే నంబర్ 735,735ఇ కు చెందిన మహిళా రైతు బోయిని లక్ష్మీకి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే రెండు బోర్లు వేయించాడు. కానీ నీరు పడక పోవ డంతో బావులు తవ్వే ప్రొక్లైన్ యంత్రాన్ని తీసుకొచ్చి ఏకంగా బావిని తవ్వించ సాగాడు అయితే బావే తవ్విస్తున్నాడు కదా అతనితో వాదనేందుకని,వ్యవసాయ పక్క భూమి అతను కదా ఎప్పటి ఒకరికొకరు చేదోడు వాడుగా ఉంటామనుకొని మహిళా లక్ష్మీ రైతు రవీందర్ రెడ్డి తవ్విస్తున్న బావిని ఆపించలేదు.ఇదే అదనుగా రవీందర్ రెడ్డి గ్రహించి ఏకంగా బావిలో సైడ్ బోరు వేయడానికి ఆదివారం బోరు లారీ తీసుకొచ్చాడు.రాత్రి ఎవరు గ్రహించరు కదా అని దాదాపు 2 నుండి 3 సైడ్ బోర్లు వేయించాడు.ఇది గమనించిన రవీందర్ రెడ్డి వ్యవసాయ భూమి పక్కన ఉన్న దళిత వర్గానికి చెందిన మహిళా రైతు లక్ష్మీ వెళ్ళి అడుగగా నా భూమిలో నేను ఏమైనా చేసుకుంటా అడగటానికి మీరెవరని వారించాడు.మహిళా రైతు లక్ష్మీ విషయాన్ని సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అప్పటికే రవీందర్ రెడ్డి తన వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని



లక్ష్మీని,అక్కడ ఉన్న తన చిన్న కుమారుడు ప్రణయ్‌ను వారించారని తెలిపింది.ఇప్పటికే ఎండలు ఎక్కువగా కొడుతున్నాయని తన వ్యవసాయ భూమిలో వేసిన పంటకు సాగు నీరు అందక సగం పంట ఎండిపోయిందని తన వ్యవసాయ భూమి పక్కన ఉన్న భూమి యజమాని రవీందర్ రెడ్డి తమను నష్టపరచాలని శత విధాలుగా ప్రయత్నం చేస్తున్నాడని,గత నెల క్రితమే రెండు బోర్లు వేశాడని ఇప్పుడు తమకు సమాచారం ఇవ్వకూడా అనుమతులు తీసుకోకుండా బావి తవ్వకం చేస్తున్నాడని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం చిగురుమా మిడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసింది.విషయం గురించి రెవెన్యూ అధికారులను సమాచారం అడగడానికి ప్రయత్నించగా రైతు భరోసా పథకం ముఖ్యమంతి విడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ఉండడంతో రెవెన్యూ అధికారులు స్పందించలేదు.

**నిత్యాన్న సత్రానికి**

## 50 వేలు విరాళం అందజేత



**వాస్తవం : వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు విరాళాలు సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన గన్ కోట రామకృష్ణయ్య--విమల దంపతులు సోమవారం నిత్యాన్న సత్రం కోసం రూ.50,000 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని డిఈ రఘునందన్ ద్వారా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ కి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.ఆలయ అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారి కుటుంబానికి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

**సర్పంచ్ ఆరూరి నరేష్ ఆధ్వర్యంలో**

## చలివేంద్రం ఏర్పాటు



**వాస్తవం : మాద్దులపల్లి**

మాదుగుల పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండల కేంద్రంలో వేసవికాలంలో ప్రజలకు ప్రయాణికుల కొరకు మాదుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్ ఆధ్వర్యంలో చలివేంద్రన్న ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సంగీత గ్రామ కార్యదర్శి కాశీం ఉపసర్పంచ్ మల్లేపల్లి వెంకన్న బిల్ కలెక్టర్ నరేందర్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



వాస్తవం



# 100శాతం

'తెలంగాణ పునర్నిర్మాణం కోసం ప్రజల మంచి కోరే వారంతా ఒక్కటి కావాలి.. జగిత్యాల జైత్ర యాత్రతో రాజకీయ పునరేకీకరణ యజ్ఞం ప్రారంభం కావాలి.. ఇందుకు అందరూ కలిసి రావాలి' అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను ఎత్తివేస్తామని ప్రకటించారు. జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వారు కాబట్టి తెలంగాణ భవిష్యత్ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరారన్నారు.ఆరు నూరైనా నూటికి నూరు శాతం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, జీవన్‌రెడ్డి మంచి పదవిలోకి వస్తారు, ఇక నుంచి జగిత్యాల యుద్ధం మీ వంతు, తెలంగాణ యుద్ధం నా వంతు అంటూ కేసీఆర్ ఉత్సాహ పరిచారు.

# అధికారం బీఆర్ఎస్‌దే

## జగిత్యాల గడ్డపై కేసీఆర్ గర్జన

## బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

### 20 నెలలు నా ఉసురు పోసుకున్నారు.. జీవన్ రెడ్డి భావోద్వేగం

- తెలంగాణ పునర్నిర్మాణానికి కలిసి రావాలి
- రాజకీయ పునరేకీకరణకు సిద్ధం కండి
- మా ప్రభుత్వం రాగానే హైడ్రాను ఎత్తి వేస్తాం
- కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బయటకు రాలేదు..
- చిల్లర మాటలు తప్ప మంచి పథకాలు ఏమైనా పెట్టారా?
- ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే కేసీఆర్ చావాలని అంటున్నారు
- వేయి జన్మలెత్తినా నేను చావను నా కొడుకా..
- పిల్లి శాపాలకు ఉట్టి తెగి పడుతుందా?
- జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్





(వాస్తవం : జగిత్యాల)

'తెలంగాణ పునర్నిర్మాణం కోసం ప్రజల మంచి కోరే వారంతా ఒక్కటి కావాలి.. జగిత్యాల జైత్ర యాత్రతో రాజకీయ పునరేకీకరణ యజ్ఞం ప్రారంభం కావాలి.. ఇందుకు అందరూ కలిసి రావాలి' అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను ఎత్తివేస్తామని ప్రకటించారు. జీవన్‌రెడ్డి గుండె ధైర్యం ఉన్న వారు కాబట్టి తెలంగాణ భవిష్యత్ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరారన్నారు. పదవులు ఆయనకు కొత్త కాదు, ఆయనను పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నామని ప్రకటించారు. ఆరు నూరైనా నూటికి నూరు శాతం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, జీవన్‌రెడ్డి మంచి పదవిలోకి వస్తారు, ఇక నుంచి జగిత్యాల యుద్ధం మీ వంతు, తెలంగాణ యుద్ధం నా వంతు అంటూ కేసీఆర్ ప్రజలను ఉత్సాహ పరిచారు. ఏడాది తర్వాత ప్రజల్లోకి వచ్చి ప్రసంగించిన కేసీఆర్ బావోద్వేగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై విరుచుకు పడ్డారు. అడ్డగోలు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతుబంధు, దళిత బంధు పథకాలను విస్మరించి రైతులను పేదలను ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. మోస పోతే గోసపడుతామని తాను ముందే హెచ్చరించినా కేవలం కొందరు ఆశ పడితే 1.7 శాతం తేడాతో కాంగ్రెస్ గెలిచిందని ఆయన అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవకాశం ఇవ్వాలని తాను బయటకు రాకుండా ఉన్నానని అయితే చిల్లర మాటలు తప్ప మంచి పథకాలు ఏమైనా పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. తన హయాంలో రైతులకు కరెంటు బాధ ఉన్నదా.. ఎరువుల బస్తాల కొరత ఉన్నదా.. ఆలోచించాలన్నారు. ప్రస్తుతం ఎరువుల బస్తాల కోసం యాప్ పట్టుకుని తిరిగితే కాళ్ల వాపులు వస్తున్నాయి తప్ప ఎరువుల బస్తాలు రావడం లేదని కేసీఆర్ విమర్శించారు. రాష్ట్ర ఆదాయం ఎందుకు దిగజారి పోయిందో రియల్ ఎస్టేట్, భూముల ధరలు ఏలా ఉండేవో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో తాము ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంట వెంటనే డబ్బులు అందించామని, తడిసిన ధాన్యాన్ని కూడా కొన్నామని, ఇప్పుడు మక్కలు కొనే వారు కూడా లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.చేనేత కార్మికుల ఆత్మహత్యలు మొదల య్యాయని కేసీఆర్ అన్నారు. పీఆర్సీ ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగలు దాచుకున్న డబ్బులు పొందలేక పోతున్నారంటూ విమర్శించారు. ఎవరితో మాట్లాడినా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే జీవన్‌రెడ్డి లాంటి వారి నోట నుంచి కూడా కాంగ్రెస్ పోవాలి, బీఆర్ఎస్ రావాలి అనే మాట వస్తున్నదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయన చెప్పారు. మిషన్ కాకతీయ కింద ఎన్నో చెరువులను అభివృద్ధి చేసినా ఇల్లు కూల గొట్టామా.. గుడిసెలు కూల్చి వేశామా.. అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ఏదైనా ప్రశ్నిస్తే కేసీఆర్ చావాలని అంటున్నారు. వేయి జన్మలెత్తినా నేను చావను నా కొడుకా.. పిల్లి శాపాలకు ఉట్టి తెగి పడుతుందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను కళ్లకు కట్టినట్లు వివరించారు. తాను ఉద్యమ నాయకత్వాన్ని చేపట్టి రాష్ట్రానికి సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన పథకాలను ఇప్పుడు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరస్థితులను ప్రజలకు వివరించారు. ప్రజలకు తమ ప్రభుత్వ హయాంలో అమలు జరిగిన ప్రజా సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అవి నిలిచి పోయిన తీరును ప్రజల ముందు ఉంచారు. ఇప్పుడేమి రోగం వచ్చిందని పథకాలు నిలిచిపోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధుకు రాం..రాం చెబుతారు, దళితబంధుకు జైభీం చెబుతారంటూ ముందే చెప్పాను అని గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో వారం రోజుల వ్యవధిలోనే రైతు బంధు సాయం అందించామని, ఇప్పుడు రెండు నెలలకొసారి ఆరు వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తున్నారని కేసీఆర్ ఎద్దేవా చేశారు. జగిత్యాలలో సభ ఉందని తెలిసి రెండో విడుతల్లో ఆరు వేల రూపాయలను విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులందరికి రైతు బంధు సాయం అందాలంటే తాను మరికొన్ని సభలు పెట్టాలేమో అని ఆయన అన్నారు. జగిత్యాలలో జరిగిన ఈ సభకు పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో బీఆర్ఎస్ నేతల్లో ఉత్సాహం నెలకొంది.

### మళ్లీ వచ్చేది 100 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే

నూటినూరు శాతం మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘాటించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉండే, దుఖం వచ్చేది ఎమ్మెల్యేలుగా ఉన్ను ఏం చేయలేని పరిస్థితి.. ఆగమాగం. ఎట్లుండె తెలంగాణ. తెలంగాణ రాకముందు ఎంత భయంకరమైన బాధలుండే.. ఎంత కష్టముండే.అసెంబ్లీలో వరంగల్ ఎమ్మెల్యే ఉండే ఏదో విషయంలో ఆయన మాట్లాడపోతే .. ఏ అసెంబ్లీలో తెలంగాణ అని మాట్లాడొద్దు.. అనొద్దు.. నిషేధం. అంత భయంకరమైన వివక్ష. మన భాష, మన బతుకు మీద, మన నీళ్ల మీద దాడి, మన ఉద్యోగాల మీద మన వనరుల మీద, మన ఆస్తుల మీదమొత్తం దోపిడీ చేయడం తప్ప ఇక్కడి ప్రజలను బికారీల్లాగా వదిలిపెట్టారని కేసీఆర్ అన్నారు.రైతాంగం ఆగమాగమైపోయి చెట్టుకొకలు పుట్టుకొకరు అయిపోయారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాలువ ఉన్నట్వంటి జగిత్యాల, మెట్‌పల్లి, చొప్పదండి ప్రాంతాల నుంచి కూడా దుబాయికి, బొంబాయికి వలసలు, పాలమూరు జిల్లా అయితే భయంకరమైన వలసలు. కొన్ని పార్టీలు చేసే పని చూస్తే బాధ కలిగేది. మహబూబ్‌నగర్ జిల్లాలో నూటికి 90 మంది యువకులు వలస. బతుకాలంటే బతుకపోవాలే. అక్కడ బతుకు లేదు. ఉన్న ముసలోళ్లకు వాళ్లు డబ్బులు పంపిస్తే కంట్రోల్ బియ్యం కొనుక్కొని తిని బతకాలి. అండ్ల కొంతమందికి అందకపోతే కొన్ని పార్టీల వాళ్లు తామేదో గొప్పతనం చేసినట్టు గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు. అంత అద్వాన్న స్థితికి తెలంగాణను దిగజార్చారు.అది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వం కావొచ్చు. మంచినీళ్లు ఇయ్యలె. కరెంట్ ఇయ్యలె. మనదగ్గర నిలదీసే నాయకులు లేరు. అందరూ కట్టుబానిసలైపోయారు. ఆ పరిస్థితుల్లో మూలిగే నక్క మీద తాటికాయ ఆనాడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా కరెంట్ చార్జీలు పెంచిండు. తెల్లారే నేనొక ఉత్తరం రాసిన. నీ కరెంట్ చార్జీల పెంపుదల వాపసు తీసుకో. లేకపోతే ఈ సమైక్య రాష్ట్రంలో మాకు న్యాయం జరుగదని నేను తెలంగాణ ఉద్యమానికి పోవాల్సి వస్తదని చెప్పిన. ఆయన తీసుకోలేదు. కొంతమంది రైతులు పోరాటానికి హైదరాబాద్‌కు వస్తే పట్టపగలు 11:30 గంటలకు విచ్చలవిడిగా కాల్చి చంపేస్తే ముగ్గురు రైతులు అక్కడికక్కడే చనిపోయారు. ఇక లాభం లేదు. ఆ తర్వాత నిర్ణయం తీసుకున్నం. ఎదురు తిరిగితే వీళ్లు కాల్చి చంపారు. జెండా ఎత్తడం తప్ప మార్గం లేదని చెప్పి ఆనాడు తెలంగాణ ఉద్యమానిక శ్రీకారం చుట్టినం. వెంబడి ఎవరు వచ్చినా రాకున్న ఆరే ప్రజలున్నరు.. యువకులున్నరు అని బయలు దేరిన అని కేసీఆర్ అన్నారు.

### బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి.. జగిత్యాల సభ వేదికపైనే ప్రకటించిన కేసీఆర్

జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారంటేనే ఊపు వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికపై జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. జీవన్ రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాని ప్రకటించారు. ఆరు నూరైనా.. నూటికి నూటి శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా జీవన్ రెడ్డి అనేక పదవులు, సేవలు అందిస్తారని తెలిపారు. ఇది కేసీఆర్ మాట అని స్పష్టం చేశారు. 45 ఏండ్ల నుంచి మేం స్నేహితులం. భిన్న రాజకీయ సిద్ధాంతాల కారణంగా విడివిడిగా పనిచేశామని తెలిపారు. కానీ తమ స్నేహంలో లేదని పేర్కొన్నారు. బాధలు, సుఖాలు, అభిప్రాయలను పంచుకునేవాళ్లమని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి ఉండే నిబద్ధత, ప్రజా జీవితంలో పనిచేసిన పద్ధతి ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఒక్క జగిత్యాలలోనే కాదు.. పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా, పొరుగున ఉన్న అనేక జిల్లాల్లో ఆయనకు అభిమానులు ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నా.. మంత్రిగా ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. జగిత్యాల అభివృద్ధిని ఏమాత్రం విస్మరించలేదని పేర్కొన్నారు.తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరీంనగర్‌లో సభ పెడితే అక్కడికి ప్రజాప్రతినిధిగా జీవన్ రెడ్డి వచ్చారని తెలిపారు. అప్పుడు బోర్నపల్లి దగ్గర గోదావరిపై బ్రిడ్జి కావాలని అడిగారని గుర్తుచేశారు. అక్కడి నుంచే ఆదేశాలిచ్చి, 70 కోట్లు మంజూరు చేసి బ్రిడ్జి కట్టించానని తెలిపారు. తన నియోజకవర్గం పట్ల జీవన్ రెడ్డికి ఉన్న ప్రేమ అద్భుతమని కొనియాడారు. అందుకే జీవన్ రెడ్డికి మంచి పేరు ఉందని అన్నారు.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే ఎలా ఉంటుందని పలువురు సర్వేలు చేసి చెప్పారని కేసీఆర్ తెలిపారు. జగిత్యాలతో పాటు చొప్పదండి, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, ఇలా చాలా నియోజకవర్గాల్లో ప్రభావం ఉంటుందని ఆ సర్వేల్లో తేలిందని పేర్కొన్నారు. అది జీవన్ రెడ్డి విశిష్టత అని వివరించారు.జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక సమితి ప్రెసిడెంట్‌గా ప్రారంభించి, ప్రజా సమస్యలపై పోరాడారని తెలిపారు. నిఖార్సైన ప్రజా కార్యకర్తగా నిరూపించుకుని అంచెలంచెలుగా ఎదిగి, అనేక పదవులు చూశారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి పదవులు కొత్త కాదు.. ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రి పదవి అలంకరించడం అనేక రంగాల్లో పనిచేశారని గుర్తుచేశారు. జీవన్ రెడ్డిని మొన్న కలిసినప్పుడు.. కుటుంబంలో అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని చెప్పానని తెలిపారు.

### మళ్లీ తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేయాల్సిందే.. కేసీఆర్ పిలుపు

కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలకు పనికొచ్చే పని ఒక్కటి కూడా లేకపోగా.. కూల్చివేతలు, కాల్చివేతలు, పోలీసుల దాడులు, ఎదురు మాట్లాడితే వారిని పట్టుకుపోవడమే ఉందని విమర్శించారు. ఆనాడు బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ ఒత్తిడి తీసుకొచ్చారని కేసీఆర్ గుర్తుచేశారు. నా ప్రాణం పోయినా సరే మీటర్లు పెట్టనని చెప్పానని.. అన్నట్లుగానే పెట్టలేదని తెలిపారు. మీటర్లు పెట్టకపోతే 30 వేల కోట్లు కట్ చేస్తానని మోదీ అన్నాడని.. కట్ చేశాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 30 వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని కూడా తెలంగాణలో కరెంటు మీటర్లు పెట్టనివ్వలేదని చెప్పారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లి కరెంటు మీటర్లు పెట్టేందుకు ఒప్పుకున్నారని తెలిపారు. అప్పటి రూ.30వేల కోట్లు తీసుకుని.. వ్యవసాయ కరెంటు మీటర్లకు మోటర్లు పెట్టేందుకు సంతకం పెట్టారని పేర్కొన్నారు. తొందరలోనే రాష్ట్రంలోని వ్యవసాయ కరెంట్ మోటార్లకు మీటర్లు వస్తాయని తెలిపారు. వీటిని ఎదుర్కొందామా.. మీటర్లు పెట్టకుండా యుద్ధం చేస్తామా అని పిలుపునిచ్చారు. రైతులు మంచిగుండాలి.. వ్యవసాయం మంచిగుండాలి.. పల్లెలు బాగుండాలి.. వృత్తి పనులు బాగుండాలనే కదా మనం అంటున్నామని కేసీఆర్ తెలిపారు. తమ ప్రభుత్వంలో యాదవులకు గొర్రెలు ఇప్పించామని.. ఇప్పుడొస్తున్నాయా అని ప్రశ్నించారు. మత్స్యకారుల కోసం చేప పిల్లలు పంపిణీ చేశామని.. ఇప్పుడు ఇస్తున్నారా అని అడిగారు. బీడీ కార్మికులు ఎవరూ అడగకుండానే.. పెన్షన్లు ఇచ్చామని గుర్తుచేశారు. భారతదేశంలో ఎవరైనా అలా ఇస్తారా అని ప్రశ్నించారు. కానీ కాంగ్రెసోళ్లు పెన్షన్లు పెంచుతామని ఎగ్గొట్టారని అన్నారు. అదొక్కటే కాదని.. ఇంట్లో ఉన్న ఆడబిడ్డకు మహాలక్ష్మి అని రూ.2500 ఇస్తామని చెప్పారని.. ఇచ్చారా అని ప్రశ్నించారు. స్కూటీలు ఇచ్చారా అని అడిగారు. అలా ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏ ఒక్కటి ఇవ్వలేదని చెప్పారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతుందని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంలో ప్రజల మంచిని కోరే ప్రతి ఒక్కరూ ఒక్కటి కావాల్సిందేనని పిలుపునిచ్చారు. మళ్లీ తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాల్సిందేనని స్పష్టం చేశారు. దాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.

# పాపాల భైరవుడు కేసీఆర్

## ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తా

- అలా చేయకపోతే నా పేరు మార్చుకుంటా
- బతికుండగా మీరు అధికారంలోకి రారు
- వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు కానీ ఆయన, కొడుకు, బిడ్డ ఫాంహౌజ్‌లు కట్టుకున్నారు
- ఆయన చేసిన పాపాలకు ఉరి తీసినా తప్పు కాదు
- నిజాం సర్కార్లో అయితే చెట్టుకు కట్టేసి కొట్టేవాళ్లు
- వైఎస్-డీఎస్‌లా మహేశ్, నేను.. మళ్లీ అధికారంలోకి
- భూపాలపల్లి జిల్లా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- రైతు భరోసా రెండో విడత కార్యక్రమానికి శ్రీకారం



**"పాపాల భైరవుడు కేసీఆర్. ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. కానీ, ఆయనో ఫాంహౌజ్.. కొడుకో ఫాంహౌజ్.. అల్లుడో ఫాంహౌజ్.. బిడ్డో ఫాంహౌజ్ మాత్రం కుట్టుకున్నారు. వాస్తు మంచిగ లేదని ప్రగతి భవన్, సచివాలయం కట్టాడు. వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం కేసీఆర్! ప్రజా పాలనా.. పాపాల భైరవుడా!? రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఇప్పుడున్న ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయకపోతే నా పేరు మార్చుకుంటా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ చేసిన పాపాలకు ఇదే ఆటవిక రాజ్యమైతే.. అడవిలో ఆయనను చెట్టుకు ఉరేసినా తప్పు లేకుండా పోయేదని మండిపడ్డారు. నిజాం సర్కార్లో అయితే కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొట్టేవారన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తురుపల్లిలో సోమవారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

**వరంగల్ , ఏప్రిల్ 20 :** "పాపాల భైరవుడు కేసీఆర్. ఆ దరిద్రుడు పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. కానీ, ఆయనో ఫాంహౌజ్.. కొడుకో ఫాంహౌజ్.. అల్లుడో ఫాంహౌజ్.. బిడ్డో ఫాంహౌజ్ మాత్రం కుట్టుకున్నారు. వాస్తు మంచిగ లేదని ప్రగతి భవన్, సచివాలయం కట్టాడు. వచ్చే ఎన్నికల్లో నువ్వో నేనో చూసుకుందాం కేసీఆర్! ప్రజా పాలనా.. పాపాల భైరవుడా!? రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఇప్పుడున్న ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయకపోతే నా పేరు మార్చుకుంటా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ చేసిన పాపాలకు ఇదే ఆటవిక రాజ్యమైతే.. అడవిలో ఆయనను చెట్టుకు ఉరేసినా తప్పు లేకుండా పోయేదని మండిపడ్డారు. నిజాం సర్కార్లో అయితే కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొట్టేవారన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తురుపల్లిలో సోమవారం జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇతర మంత్రులతో కలిసి రైతు భరోసా రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా పథకంలో భాగంగా రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. మొదటి, రెండు విడుతల్లో కలిపి రూ.5,700 కోట్లు జమ చేశామని, ఇంకో రూ.3,300 కోట్లు జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలనే గొప్ప సంకల్పం తీసుకున్నామన్నారు. రైతులు పండించిన సన్న వడ్లను 3.15 కోట్ల మంది పేదలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. "స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గొప్పలు చెప్పుకునేవాళ్లు పేదవాళ్లకు సన్నబియ్యం ఇయ్యాలనే ఆలోచన చేసిర్రా!? గడీల్లో ఉండి బిర్యానీలు తినుకుంటూ దొడ్డు బియ్యం ఇచ్చారు. ఆనాడుసమ్మక్క సారలమ్మ సాక్షిగా నేను, ఆదిలాబాద్‌లో భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం.. ఏడాది తిరిగేలోగా రైతు రుణమాఫీ చేశాం. దేశానికే ఆదర్శంగా నిలబడ్డాం" అని వ్యాఖ్యానించారు."పేదల కళ్లలో ఆనందం చూస్తున్నందుకు ప్రజా పాలన పోవాల్నా!? ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినందుకు పోవాల్నా..? తెలంగాణ ఉద్యమంలో సమిధలైన శ్రీకాంతచారి, కిష్టయ్య ఆలోచనలతో ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు పోవాల్నా.. సన్న బియ్యం ఇస్తునందుకు పోవాల్నా!? 200 యునిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నందుకు పోవాల్నా? రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు పోవాల్నా, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నందుకు పోవాల్నా!? బ్యాంకు లింకేజీ రుణాలు ఇస్తూ కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనుకుంటున్నందుకు పోవాల్నా, వేములవాడ, బాసర సరస్వతి, కాళేశ్వరం క్షేత్రం, భద్రాచలం రాముల వారి గుడిని అభివృద్ధి చేస్తున్నందుకు పోవాల్నా!?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇస్తామని డబ్బా ఇళ్లు ఇచ్చాడని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. ఆనాడు బతుకమ్మ పేరిట ఇచ్చిన చీరెలను పొలాలకు కట్టుకున్నారని, నేడు సీతక్క నేతృత్వంలో ఇచ్చిన చీరలతో ఆడపడుచులు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంత మందినైనా తొక్కుకుంటూపోతామని వ్యాఖ్యానించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్‌ను ప్రధాన మంత్రిని చేసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ప్రతిపక్షాలను వంద కిలో మీటర్ల గొయ్యి తీసి పాతిపెడదామని అన్నారు. "ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాం. వచ్చేసారి కూడా జెండా ఎగరేస్తాం" అని స్పష్టం చేశారు. 2024 నుంచి 2034 వరకు ప్రజా పాలన ఉంటుందని, నాడు వైఎస్సార్-డీఎస్‌ల మాదిరిగా ప్రస్తుతం తాను, మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్' అంటూ బహిరంగ సభకు హాజరైన కార్యకర్తలతో నినాదాలు చేయించారు.ఒక్క ఏడాది పదవి లేకపోతే కాంగ్రెస్ కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరతావా!? అంటూ మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయనకు పెద్ద మనిషి అని పిలిపించుకునే అర్హతా ఉందా!? అని ప్రశ్నించారు. "కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ చేసింది!? 14 సార్లు బీఫాం ఇచ్చింది. 11 సార్లు ఎమ్మెల్యే, ఒక్కోసారి ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి గెలిపించుకుంది. 40 ఏళ్లు నీ కోసం, నీ కుటుంబం కోసం కార్యకర్తలు వెన్నుగా నిలిచారు. లక్షలాది మంది కార్యకర్తలు రక్తాన్ని చెమటగా మార్చడం వల్ల మువ్వన్నెల జెండా ఎగిరింది. నీ నెత్తిమీద దరిద్రం ఉండి ఓడిపోతే.. ప్రజాపాలన పోవాల్నా!? వెనక్కి వెళ్లి పుట్టు పూర్వోత్తరాలు తవ్వితే నీ నిజ స్వరూపం తెలుస్తుంది. ఇందుకు మంత్రి తుమ్మల సజీవ సాక్ష్యం. ఆనాడు అన్నగారు ఎన్టీఆర్ భుజం తట్టి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. ఎక్సైజ్ శాఖ మంత్రిని చేస్తే నాదెండ్ల భాస్కర్ రావుతో జత కట్టి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచావు" అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీకు సిగ్గు శరం ఉందా.. అని విమర్శించారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క, వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం దోషులను వదిలేది లేదు

**కాలేశ్వరం ప్రాజెక్టు పై కేంద్రం మౌనంగా ఎందుకు ఉంది**

**ప్రాజెక్టును రిపేరు చేసి నీరు అందిస్తాం**

**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**వాస్తవం, భూపాలపల్లి, ఏప్రిల్ 20:**



కాలేశ్వరం ప్రాజెక్ట నిర్మాణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం  లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని, దోషులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం భూపాల పల్లి జిల్లాలో పర్యటించిన సీఎం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి అధికారులతో సమీక్ష జరిపిన తర్వాత మీడియా సమావేశంలో మాట్లాడారు.గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళ రావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారు అని తెలిపారు.ఆ తర్వాత వైఎస్ హయాంలో 2009 లో  38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారు అని, ప్రాణహిత చేవేళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కెసీఆర్ రీడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారు అని మండిపడ్డారు. అంచనా లను 1 లక్షా 50 వేల కోట్లకు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు.2016 లో మొదలు పెట్టిన మేడిగడ్డను 2019 లో పూర్తిచేశామని ప్రారంభించారు అని,ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందారు అని సీఎం గుర్తు చేశారు. కానీ వారి అంచనాలను తలకిందులు చేస్తూ 2023 లో మేడిగడ్డ కుప్పకూలింది అని తెలిపారు.ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1 న ఎన్ డి ఎస్ ఏ  ప్రాథమిక రిపోర్ట్ కెసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందీ అని,ఆ నివేదికను కెసీఆర్ పట్టించుకోలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపినా కూడా కేంద్రం చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. కేసీఆర్, హరీష్ ను జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్ రెడ్డి ఆనాడు అన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించింది అని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించింది అని,నెల రోజుల ముందే అధికారులతో, సాంకేతిక నిపుణులతో ఇవాళ సమావేశం పెట్టుకున్నట్లుగా తెలిపారు.బీజేపీని అడ్డ పెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయటపడతా మంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. సమావేశంలో మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి , దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్‌లు పాల్గొన్నారు.

# తిలక్ వర్మ సూపర్ సెంచరీ



**అహ్మదాబాద్ :** వరుసగా నాలుగు ఓటముల తర్వాత ముంబై ఇండియన్స్ మళ్లీ గెలుపుబాట పట్టింది. సోమవారం ఇక్కడ పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో గుజరాత్ టైటాన్స్‌ను 99 పరుగుల తేడాతో చిత్తుచేసి భారీ విజయాన్ని నమోదు చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. తిలక్ వర్మ (45 బంతుల్లో 101 నాటౌట్, 8 ఫోర్లు, 7 సిక్స్‌లు), నమన్ ధీర్ (32 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 199 రన్స్ చేసింది. ఛేదనలో టైటాన్స్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. ముంబై బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ఆ జట్టును 15.5 ఓవర్లలో 100 పరుగులకే కట్టడిచేశారు. వాషింగ్టన్ సుందర్ (26) టాప్ స్కోరర్. మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అశ్వని కుమార్ (4/24) నాలుగు వికెట్లు తీయగా ఘజన్‌ఫర్, మిచెల్ శాంట్నర్ తలా రెండు వికెట్లు పడగొట్టి టైటాన్స్‌ను కోలుకోనీయకుండా చేశారు. హ్యాట్రిక్ విజయాల తర్వాత టైటాన్స్ మళ్లీ ఓడగా ఆ జట్టుకు టోర్నీలో ఇది మూడో పరాభవం. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై.. రబాడా (3/33) విజృంభణతో పవర్ ప్లేలో డికాక్ (13), దానిష్ (2), సూర్యకుమార్ (15) వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నమన్‌తో కలిసి తిలక్ ముంబై ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 52 పరుగులు జోడించగా నమన్ నిష్క్రమించినా హార్దిక్ (15)అండగా తిలక్ రెచ్చిపోయాడు. 22 బంతుల్లో 19 పరుగులే చేసిన అతడు.. ప్రసిద్ధ్ 15వ ఓవర్లో గేర్ మార్చి 6, 4, 4 బాదాడు. అదే ఊపులో రషీద్ ఓవర్లోనూ రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. అశోక్ 18వ ఓవర్లో మూడు సిక్స్‌లు, రెండు బౌండరీలు దంచాడు. ఆఖరి ఓవర్లోనూ రెండేసి సిక్స్‌లు, ఫోర్లతో 22 రన్స్ రాబట్టి తన ఐపీఎల్ కెరీర్‌లో మొదటి శతకాన్ని నమోదుచేశాడు. మొదట 19 బంతుల్లో 22 రన్స్ మాత్రమే చేసిన అతడు.. తర్వాత 23 బంతుల్లో 82 పరుగులు రాబట్టడం గమనార్హం.